
సాక్షి తిరుపతి

గురువారం । 5 । అక్టోబర్ । 2023



పురాతన మండపం.. పునర్నిర్మాణం

అలిపిరి సమీపంలోని పురాతన మండపాన్ని త్వరలోనే పునర్నిర్మించనున్నట్లు టీటీడీ ఈఓ ధర్మారెడ్డి తెలిపారు. - 8లో



కామధేనువుపై కామిత ఫలదాత

ప్రత్యేక ఉత్సవాల్లో భాగంగా కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి కామధేను వాహనంపై దర్శనమిచ్చారు. - 8లో

	గరిష్టం	కనిష్టం
తిరుపతి	35	25
చిత్తూరు	35	25
తిరుమల	31	22
గూడూరు	37	27
నగరి	36	26

న్యూస్‌రీల్

ఒప్పందం మేరకు హైర్ బస్సులు



సమావేశంలో డీపీటీఓ చెంగల్‌రెడ్డి

తిరుపతి అర్బన్ : ఆర్టీసీతో చేసుకున్న ఒప్పందం మేరకు హైర్ బస్సులు నడపాలని జిల్లా ప్రజారవాణాధికారి చెంగల్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం తిరుపతిలోని డీపీటీఓ కార్యాయంలో హైర్ బస్సుల ఓనర్లతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా హైర్ బస్సులను అందుబాటులో ఉంచాలన్నారు. సెంట్రల్ బస్టాండ్‌లో హైర్ బస్సులను పార్కింగ్ చేయడం కుదరదని స్పష్టం చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తామే పలు సర్వీసులను మంగళం డిపోలో పార్క్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇతర సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, ఉన్నతాధికారుల సహకారంతో పరిష్కరిస్తామని తెలిపారు. సమావేశంలో హైర్ బస్సుల ఓనర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు జైచంద్ర, డిప్యూటీ సీటీఎం భాస్కర్, తిరుపతి డీఎం బాలాజీ పాల్గొన్నారు.

వాయిద్య కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా రామయ్య



రామయ్యను సత్కరిస్తున్న యానాదయ్య

నాయుడుపేటటౌన్ : మండలంలోని తిమ్మాజీ కండ్రిగకు చెందిన యాకసిరి రామయ్య నాయీ బ్రాహ్మణ వాయిద్య కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. బుధవారం ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.యలమందరావు, కార్యదర్శి మురళీకృష్ణ ఎంపిక చేసినట్లు అసోసియేషన్ నేతలు వెల్లడించారు. నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సిద్ధివటం యానాదయ్య చేతుల మీదుగా సత్కరించినట్లు వివరించారు.

ఓపెన్ వర్సిటీలో కోర్సులకు దరఖాస్తులు

తిరుపతి సిటీ : ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీ స్టడీ సెంటర్‌లో డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కో–ఆర్డినేటర్ మల్లికార్జునరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బీఏ, బీకామ్, బీఎస్సీ, ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీతోపాటు బీఎల్‌ఐఎస్‌సీ, ఎంఎల్‌ఐఎస్‌సీ, ఎంబీఏ, పీజీ డిప్లొమా సర్టిఫికెట్ కోర్సులకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు వెల్లడించారు. ఆసక్తిగలవారు ఈ నెల 20వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ముక్కంటి సేవలో విదేశీ భక్తులు



ఆలయ ధ్వజస్తంభం వద్ద జర్మనీ దేశస్తులు

శ్రీకాళహస్తి(తిరుపతి జిల్లా): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామివారిని బుధవారం జర్మనీ దేశస్తులు సుమారు 20 మంది దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. గురు దక్షిణామూర్తి సన్నిధిలో పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. విదేశీ భక్తులు మాట్లాడుతూ స్వామి,అమ్మవార్లను సేవించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.

శ్రీవారి దర్శనానికి 15 గంటలు

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లోని 18 కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. మంగళవారం అర్ధరాత్రి వరకు 79,365 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 25,952 మంది తలనీలాలు సమర్పించారు. శ్రీవారికి హుండీ ద్వారా రూ.4.77 కోట్ల ఆదాయం వచ్చింది. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. టికెట్లు లేని వారికి 15 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ టికెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనమవుతోంది.





అమ్మవారి దర్శనానికి భక్తుల క్యూ



పోలేరమ్మ తల్లి

జన జాతర

దేశవిదేశాల నుంచి తరలివచ్చిన వెంకటగిరీయులు.. జన సంద్రంగా మారిన పురవీధులు.. కట్టిపడేసేలా కళాప్రదర్శనలు.. ఇంటింటికీ వెళుతున్న మడి భిక్షాలు.. బంధు మిత్రుల రాకతో కళకళలాడుతున్న లోగిళ్లు.. పోలేరమ్మతల్లి ఆలయం వైపే సాగుతున్న అన్ని దారులు.. పుట్టింటి రూపంతో మెట్టింటి తేజంతో రథంపై కొలువుదీరిన శక్తిస్వరూపిణిని వీక్షించి తరించిన భక్త సందోహం నడుమ 'అమ్మ' సంబరం అట్టహాసంగా ఆరంభమైంది. రాష్ట్ర పండుగ హోదాలో జన జాతర వైభవోపేతంగా సాగుతోంది.

- వెంకటగిరి పోలేరమ్మ సేవకు పోటెత్తిన భక్తులు
- సంప్రదాయబద్ధంగా గాలి గంగుల పూజలు
- కనులపండువగా రథోత్సవం
- పుట్టింటి నుంచి మెట్టింటికి అమ్మవారి ప్రతిమ
- వేపమండల నడుమ కొలువైన శక్తి స్వరూపిణి
- నేడు నిలుపు.. నిమజ్జనోత్సవం



పోలేరమ్మ ఆలయం వద్ద విశేష పుష్పాలంకరణ

సైదాపురం/వెంకటగిరిరూరల్ : వెంకటగిరి పోలేరమ్మ జాతర కనులపండువగా నిర్వహిస్తున్నారు. ప్రపంచ నలుమూల నుంచి ఎక్కడెక్కడో స్థిరపడిన వెంకటగిరి వాసులు పెద్దసంఖ్యలో జాతరను తిలకించేందుకు తరలివచ్చారు. తొలిసారి రాష్ట్ర పండుగ హోదాలో జాతర జరుగుతుండడంతో భారీగా ఏర్పాట్లు చేశారు. వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జాతర నిర్వహిస్తున్నారు. భక్తులను ఆకట్టుకునేలా విశేష సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. బుధవారం ఈ మేరకు ఆయన అమ్మవారి నిలుపు స్థలం పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనం చేసుకునేలా చర్యలు చేపట్టారు. క్యూల ఏర్పాటుపై పలు సలహాలు అందించారు. ఈ క్రమంలో పోలేరమ్మ దర్శనానికి విచ్చేసిన భక్తులతో వెంకటగిరి కిక్కిరిసిపోయింది. ఇసుకేస్తే రాలనంతగా జనసంద్రంగా మారిపోయింది.

వైభవంగా రథోత్సవం

కుమ్మరివీధిలోని పుట్టింటి వద్ద పోలేరమ్మ ప్రతిమను తయారు చేసి కొలువుదీర్చారు. పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారిని ఊరేగింపుగా జీనిగలవారి వీధికి తీసుకెళ్లారు. సంప్రదాయబద్ధంగా గాలి గంగులకు పూజలు నిర్వహించారు.అమ్మవారికి కళ్లు,బుగ్గ చుక్క పెట్టారు. ఈ క్రమంలో రథంపై కొలువుదీరిన గ్రామశక్తిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. పాతకోట మీదుగా పోలేరమ్మ ఆలయం వరకు వైభవంగా రథోత్సవం సాగింది. వేప మండలతో ఏర్పాటు చేసిన చలువ పందిళ్ల కింద అమ్మవారి ప్రతిమను ప్రతిష్ఠించారు. సాయంత్రం పోలేరమ్మకు నగరోత్సవం నిర్వహించనున్నారు. అనంతరం నిమ్మజ్జనం కార్యక్రమంతో జాతర పరిపూర్ణం కానుంది.

పకడ్బందీ భద్రత : ఎస్పీ

పోలేరమ్మ జాతరకు పకడ్బందీ భద్రత కల్పించినట్లు ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం వెంకటగిరి పట్టణంలో జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ జాతర బందోబస్తులకు వెయ్యి మంది పోలీసులను నియమించామన్నారు. సుమారు 2లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశమున్నందున కట్టుదిట్టంగా విధులు నిర్వర్తించాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే నిఘా నిమిత్తం వంద సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. వెంకటగిరి పోలీసుస్టేషన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం చేశామని వెల్లడించారు. ఊరేగింపులో అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. తొక్కిసలాటలు జరగకుండా ముందస్తుగా 50 మంది స్పెషల్ పార్టీ పోలీసులకు విధులు కేటాయించామని తెలిపారు. ట్రాఫిక్ ఇక్కట్లు తలెత్తకుండా నిర్దేశించిన ప్రాంతాల్లోనే వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని భక్తులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కులశేఖర్, లక్ష్మీనారాయణరెడ్డి, గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్, డీఎస్పీలు నరసప్ప, సూర్యనారాయణరెడ్డి, రాజగోపాలరెడ్డి, రవికుమార్, యశ్వంత్ పాల్గొన్నారు.



ఏర్పాట్ల పరిశీలనలో ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి



విక్రయానికి సిద్ధంగా జీవాలు



మడి భిక్షాల సందడి





బాణ సంచా వెలుగులు



అమ్మవారి సేవకు సిద్ధంగా రథం



పురవీధుల్లో కొబ్బరికాయల అమ్మకం



సూచనలిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

అభివృద్ధే విమర్శకులకు సమాధానం





భూమిపూజ చేస్తున్న మంత్రి రోజా (ఇన్‌సెట్) షాపింగ్ కాంప్లెక్స్ నమూనా

- నగరిలో రూ.2.30 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం
- మంత్రి ఆర్కేరోజా

నగరి : నగరి బస్టాండ్ ప్రాంగణంలో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు మంత్రి ఆర్కే రోజా బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 16 ఏళ్ల కిందట రోడ్ల వెడల్పులో భాగంగా మున్సిపల్ కాంప్లెక్స్‌ను తొలగించారన్నారు. అప్పటి నుంచి పట్టువదలకుండా చేసిన ప్రయత్నాలతో నేడు కాంప్లెక్స్ నిర్మాణం సాధ్యమైందన్నారు. 897.67 చదరపు అడుగుల విస్తీర్ణంలో గుడ్‌విల్ బేసిస్‌లో రూ.2.30 కోట్ల వ్యయంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో 31 గదులు, ఫస్ట్ ఫ్లోర్‌లో 31 గదులు, సెకండ్ ఫ్లోర్‌లో మీటింగ్ హాలు, ఆఫీసులకు 3 గదులు మంజూరైన నమూనాలో తొలివిడతగా 31 గదులు నిర్మించనున్నట్లు తెలిపారు. వీటికి వేలం ముగిసి నిబంధనల మేరకు షాపులను కూడా కేటాయించినట్లు పేర్కొన్నారు. ఆరు నెలల్లో నిర్మాణం పూర్తిచేస్తామన్నారు.

ఎన్నడూ లేని విధంగా..

నగరిలో ఎన్నడూ లేని విధంగా జరిగిన అభివృద్ధి పనులే విమర్శలకు సమాధానం చెబుతాయని మంత్రి ఆర్కేరోజా అన్నారు. రూ.5.4 కోట్ల వ్యయంతో ఏరియా ఆస్పత్రి ఆధునికీకరించడంతోపాటు నగరి, పుత్తూరులో నాలుగు అర్బన్ హెల్త్‌సెంటర్లు నిర్మించామన్నారు. పీహెచ్‌సీలను సకల వసతులతో ఆధునికీకరించామని, పార్కులు, కల్యాణ మండపాలు, షాదీమహల్‌లు, ఆలయాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఆర్బీకేలు, సచివాలయాలు, సమావేశ మందిరాలు, విలేజ్ క్లీనిక్‌లను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు పేర్కొన్నారు. మనసున్న నాయకుడు కనుకే ఎన్నడూ లేనివిధంగా జగనన్న పాలనలో ఇంతటి అభివృద్ధి జరుగుతోందని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ నేత రామ్‌ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్ చైర్మన్‌లు బాలన్, వెంకటరత్నం, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

మూడు పరిశ్రమలు.. వేలాది ఉద్యోగాలు



వర్చువల్‌గా సమావేశంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



శిలాఫలకం వద్ద కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, మేయర్ శిరీష, కంపెనీల ప్రతినిధులు

తిరుపతి అర్బన్ : జిల్లాలో కొత్తగా శ్రీకారం చుట్టిన మూడు పరిశ్రమల ద్వారా వేలాది మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. బుధవారం తాడేపల్లె క్యాంపు కార్యాలయం నుంచి నూతన ఫ్యాక్టరీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవం, భూమి పూజ చేశారు. తిరుపతి కలెక్టరేట్ నుంచి కలెక్టర్‌తోపాటు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, మేయర్ శిరీష, జిల్లా పరిశ్రమల అధికారి ప్రతాప్‌రెడ్డి, ఉద్యానశాఖాధికారి దశరథరామిరెడ్డి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నాయుడుపేట ఇండస్ట్రియల్ పార్క్‌లో 66.49 ఎకరాల విస్తీర్ణంలో రూ. 825 కోట్ల పెట్టుబడితో గ్రీన్ ల్యామ్ సౌత్ ఇండియా లిమిటెడ్ కంపెనీ యూనిట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. ఈ కంపెనీతో సుమారు 1,050 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించనున్నట్లు వెల్లడించారు. అలాగే రూ.325 కోట్ల పెట్టుబడితో నెలకొల్పిన డీపీ చాక్లెట్ (కోకోవా) యూనిట్ ద్వారా 250 మందికి ఉపాధి లభించనున్నట్లు వివరించారు. దీంతో 18 వేల మంది రైతులకు మేలు చేకూరుతుందని, సంవత్సరానికి 40 వేల మెట్రిక్ టన్నుల కోకోవా ఉత్పత్తి అవుతుందని తెలిపారు. మరోవైపు రూ.4.46 కోట్ల పెట్టుబడితో ఓజిలి మండలం వాకాటి కండ్రిగ వద్ద ఏర్పాటు చేయనున్న సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌కు ముఖ్యమంత్రి భూమి పూజ చేశారన్నారు. ఈ మూడు పరిశ్రమల ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు మరింత మెరుగుపడనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో గ్రీన్ లామ్ ప్రతినిధులు కృష్ణ మోహన్, రాధాకృష్ణ, శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ జేడీ ప్రసాద రావు, ఏపీఐఐసీ నాయుడుపేట స్పెషల్ జోన్ జెడ్ఎం చంద్రశేఖరయ్య, సూళ్లూరుపేట ఆర్డీఓ చంద్రముని, చాక్లెట్ పరిశ్రమ హెచ్‌ఆర్ మేనేజర్ శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

75శాతం స్థానికులే అవకాశం: డీపీ చాక్లెట్ పరిశ్రమ చైర్మన్

వరదయ్యపాళెం: మండలంలోని కంచరపాళెం వద్ద డీపీ చాక్లెట్ కోకోవ రెండో యూనిట్‌లో 75 శాతం స్థానికులకే ఉద్యోగాలు కల్పించనున్నట్లు పరిశ్రమ చైర్మన్ దుర్గాప్రసాద్ తెలిపారు. కంపెనీ ప్రత్యక్షంగా, పరోక్షంగా 650 మందికి పైగా ఉద్యోగాలు రానున్నట్లు తెలిపారు. అలాగే ఏడాదికి 40వేల మెట్రిక్ టన్నుల చాక్లెట్ ఉత్పత్తులను తయారు చేయనున్నట్లు వెల్లడించారు. రైతులకు ఉపయోగపడేలా ఆహార పదార్థాల తయారీ యూనిట్‌ను నెలకొల్పడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందించనట్లు తెలిపారు. పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం తరపున సహకరిస్తామని భరోసా ఇచ్చారని వెల్లడించారు. ఆర్డీఓ చంద్రముని, పరిశ్రమ డైరెక్టర్ మాధురి, తహసీల్దార్ గౌరీశంకరరావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు, పార్టీ మండల కన్వీనర్ దయాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బందిల సురేష్, వైస్ ఎంపీపీ పద్మావతి, సర్పంచులు శ్రీధర్ రెడ్డి, జ్యోతి, శ్రీకాళహస్తీశ్వరాలయ ట్రస్టు బోర్డు మెంబర్ పెద్దిరెడ్డి మల్లికార్జునరెడ్డి, హెచ్‌ఆర్ మేనేజర్ శంకర్‌రెడ్డి, జనరల్ మేనేజర్ సురేష్ పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరణలో అధికారులు, కంపెనీ ప్రతినిధులు

క్లుప్తంగా

కపిలేశ్వరస్వామికి వెండి నాగపడగ, కిరీటం



నాగపడగ, కిరీటాన్ని టీటీడీ ఈఓ ధర్మారెడ్డికి అందజేస్తున్న దాతలు

తిరుపతి కల్చరల్: శ్రీకపిలేశ్వరస్వామికి తిరుపతికి చెందిన సూర నరహరి, కుసుమ దంపతులు 16 కిలోల వెండితో తయారు చేయించిన నాగపడగ, కిరీటం బుధవారం సమర్పించారు. వీటిని టీటీడీ ఈఓ ఏవీ.ధర్మారెడ్డికి అందజేశారు. వీటి విలువ సుమారు రూ.14 లక్షలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్రబాబు, ఏఈఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

పుత్తూరు రూరల్: వడమాలపేట మండలం పూడి క్రాస్ వద్ద ప్రయివేట్ గోడౌన్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 3.56 టన్నుల రేషన్ బియ్యాన్ని బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్ ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పుత్తూరు ప్రభుత్వ గోడౌన్‌కు తరలించినట్లు తెలిపారు. అప్పలాయగుంట వడ్డిపల్లెకు చెందిన కీర్తి, శ్రీహరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

మహా పాదయాత్రకు జేజేలు





కాడెద్దులతో దుక్కి దున్నుతున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి , గడప గడపకు కార్యక్రమంలో మోహిత్‌రెడ్డితో కలిసి నడుస్తున్న ప్రజానీకం

- ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం
- ఒకే కుటుంబంగా జనంతో మమేకం
- 'గడప గడపకు' కార్యక్రమంలో మోహిత్‌రెడ్డి

పాకాల : మండలంలోని సామిరెడ్డిపల్లె పంచాయతీలో బుధవారం నిర్వహించిన గడపగడపకు మహాపాదయాత్రలో తుడా చైర్మన్, వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాల్గొన్నారు. యాత్రకు విచ్చేసిన ఆయనకు అడుగడుగు నా జనం జేజేలు పలికారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత రం మోహిత్‌రెడ్డి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. సంక్షేమ బుక్‌లెట్ అందించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ కులాలు, మ తాలు, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ము ఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో సైతం వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధిస్తుందని, మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి అవుతారని స్పష్టం చేశారు. అలాగే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎల్లప్పుడూ ప్రజాసేవే పరమావధిగా ఉంటారన్నారు. ఆయన బాటలోనే తమ కుటుంబం ఎప్పుడు జనం వెంటే ఉంటుందని తెలిపారు.

రూ.2.39 కోట్లతో అభివృద్ధి పనులు

సామిరెడ్డిపల్లి పంచాయతీలో రూ.2.39 కోట్లతో అభివృద్ధి పనుల చేపట్టినట్లు మోహిత్‌రెడ్డి వెల్లడించారు. పంచాయతీ పరిధిలోని ప్రతీ గ్రామంలో మురుగు కాలువలు నిర్మించామన్నారు. రహదారులను మెరుగు పరిచామని తెలిపారు. సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, పాలశీతలీకరణ కేంద్రం, వెల్‌నెస్ సెంటర్, వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీ, జగనన్న సమావేశ మందిరం, ఆర్‌ఓ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేశామని వివరించారు.

అన్నదాతకు అండగా దుక్కి దున్ని..

సామిరెడ్డిపల్లె సమీపంలోని పంటపొలంలో ఓ రైతు మిరప పంట నారు వేయడానికి కాడెద్దులతో దు న్నుతున్న విషయాన్ని మోహిత్‌రెడ్డి గమనించారు. ఆ రైతు వద్దకు వెళ్లి క్షేమ సమాచారాలు ఆరా తీశా రు. అనంతరం నాగలి పట్టి కాడెద్దులతో దుక్కి దు న్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం, సర్పంచ్ అమరావతి, జెట్టిగుండ్ల జనార్దన్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, హరికృష్ణారెడ్డి, మదనమోహన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నాథమునిరెడ్డి, హరీష్, మహేశ్వర్‌రెడ్డి, గోపీ పాల్గొన్నారు.

పురాతన మండపం.. పునర్నిర్మాణం

- అలిపిరి వద్ద రూ.1.36 కోట్లతో పనులు ప్రారంభం
- టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి వెల్లడి



నమూనా చూపుతున్న టీటీడీ ఈఓ ధర్మారెడ్డి, జేఈఓ వీరబ్రహ్మం

తిరుపతి కల్చరల్ : తిరుమల నడక మార్గంలో అలిపిరి పాదాల మండపం వద్ద శిథిలావస్థకు చేరుకున్న భక్తులు విశ్రాంతి తీసుకునే పురాతన రాతి మండపాన్ని త్వరలో పునర్నిర్మించనున్నట్లు టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన జేఈఓ వీరబ్రహ్మంతో కలిసి మండపాన్ని పరిశీలించారు. ఈఓ మాట్లాడుతూ 16వ శతాబ్దంలో అప్పటి రాజులు శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు నడక మార్గానికి ఇరువైపులా రెండు రాతి మండపాలు నిర్మించినట్లు తెలిపారు. వాటిలో ఒకటి శిథిలావస్థకు చేరుకుందని, ఇది వరకే ఒకసారి మరమ్మతులు కూడా చేశారన్నారు. ఈక్రమంలో టీటీడీ ఇంజినీరింగ్ విభాగం వారు ఇచ్చిన నివేదిక మేరకు మండపాన్ని పునర్నిర్మించాలని టీటీడీ నిర్ణయించిందని వెల్లడించారు. ఇందులోని రాతి స్తంభాలు, పై కప్పును పునర్నిర్మాణంలో వినియోగించనున్నట్లు చెప్పారు. మండపం వెనుక వైపున గోడ పూర్తిగా కూలిపోయిందని, అందుకే భక్తులు లోపలికి వెళ్లకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. రూ.1.36 కోట్లతో త్వరలో ఈ రాతి మండపం పునర్నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. గతంలో తిరుమలలో శిథిలావస్థకు చేరుకున్న పార్వేటి మండపాన్ని పునర్నిర్మించినప్పుడు సామాజిక మధ్యమాల్లో కొందరు వ్యక్తులు టీటీడీపై దుష్ప్రచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా అసత్య ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీటీడీ సీఈ నాగేశ్వరరావు, ఎస్ఈ–2 జగదీశ్వర్‌రెడ్డి, ఈఈ ప్రసాద్, డిప్యూటీ ఈఈ ప్రకాష్‌బాబు, ఏఈ బాలకృష్ణ పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ప్రముఖులు



రాహుకేతు పూజ చేస్తున్న అశ్వనీనాచప్ప



సినీ గాయకుడు కాలభైరవ

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామివారిని మాజీ క్రీడాకారిణి అశ్వనీనాచప్ప, సినీ గాయకుడు కాలభైరవ బుధవారం వేర్వేరుగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ దక్షిణ గోపురం వద్ద అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అశ్వనీ నాచప్ప ప్రత్యేక రాహుకేతు పూజ చేయించుకున్నారు. గురుదక్షిణామూర్తి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలను అందజేశారు.



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ ప్రొఫెసర్ రాజారెడ్డి

తిరుపతి సిటీ: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత కావాలని ఎస్వీ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.రాజారెడ్డి పిలుపునిచ్చారు. 'పర్యావరణ సుస్థిరత–స్త్రీల పాత్ర' అనే అంశంపై ఎస్వీ యూనివర్సిటీలో రెండు రోజుల జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా వీసీ మాట్లాడారు. మానవ తప్పిదాల వల్ల పర్యావరణానికి పెనుముప్పు కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమల వ్యర్థాలు, వాహనాల కాలుష్యం, ప్లాస్టిక్ వంటి వాటి వల్ల భూతాపం పెరిగిపోతోందన్నారు. ఎస్వీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఓఎండీ హుస్సేన్ మాట్లాడుతూ, భూతాపం తగ్గించేందుకు కృషి చేయాలన్నారు నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల వాడకానికి స్వస్తి పలకాలని విజ్ఞప్తి చేశారు. సదస్సులో ప్రొఫెసర్ పద్మనాభం, జాతీయ సదస్సు డైరెక్టర్ సుధారాణి, ప్రొఫెసర్ ఆర్‌బి.సత్యవతి, డాక్టర్ రమణ, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ జగదీశ్వరి, డాక్టర్ పి.సునీత పాల్గొన్నారు.

కామధేనువుపై కామితఫలదాత



కామధేను వాహనంపై ఉభయదేవేరులతో గణనాథుడు

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ప్రత్యేక ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి కామధేను వాహనంపై భక్తులను కటాక్షించారు. వేకువ జామున ఆలయంలో అభిషేక పూజలు, ప్రత్యేక అలంకరణల అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. రాత్రి అలంకార మండపంలో శ్రీసిద్ధి, బుద్ధి, సమేత వినాయక ఉత్సవమూర్తులను పట్టుపీతాంబరాలు, పరిమళభరిత పుష్పమాలికలు, విశేషాభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. తదుపరి ఊరేగింపుగా తీసుకెళ్లి కామధేను వాహనంలో కొలువుదీర్చారు. మంగళవాయిద్యాలు, మేళతాళాలు, కోలాటాలు, భజన బృందాల ప్రదర్శనల నడుమ ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఈఓ వెంకటేశు, ఆలయ మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, ఏఈఓ ఎస్వీ కృష్ణారెడ్డి, ఇన్‌స్పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పట్టు వస్త్రాలు సమర్పణ

ఉదయం స్వామివారికి స్త్రీశిశు సంక్షేమశాఖ రాయలసీమ రీజినల్ చైర్‌పర్సన్ శైజలా చరణ్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలను సమర్పించారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం పట్టు వస్త్రాలను స్వామివారి చెంత పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి వేదపండితులచే ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందించారు.

నేటి కల్పవృక్ష వాహన సేవకు ఏర్పాట్లు

ప్రత్యేక ఉత్సవాల్లో గురువారం రాత్రి కల్పవృక్ష వాహనంలో స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉభయదారుల ఆధ్వర్యంలో ఆలయంలో విదేశీ పుష్పాలతో ఆలయం, పరిసరాలను అలంకరిస్తున్నారు. వాహన సేవకు ప్రత్యేక విదేశీ పుష్పాలు తెప్పించామని, సాయంత్రం అలంకరించనున్నట్లు వివరించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

PARAMEDICAL
■ B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395.

ONE SITTING
■ Direct 10th, Inter one Sitting, B.A, B.Com,B.Sc, BBA, B.Tech,M.A, M.Com, M.Sc, MBA, MCA, Distance Education, Tirupati, 7416478396, 7416478395.

Real Estate

LAND FOR SALE
■ Puttur, Pallipattu 6.50 Acres 380 Cocunut Trees, Bore, Free EB 1 Acre 35 Lacs: Cont: 94445 58585, 95858 44123

Services

బంగారం కొనబడును
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521

Wanted

■ సెక్యూరిటీ గార్డ్స్ ASO & SO, A:20 to 45 బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూంలో ఆఫీస్ బాయ్స్ తిరుపతిలో పనిచేయుటకు కావలెను. ✆ 9989139239, 8904040900.

■ Wanted Male /Female for field and office Executives work at Tirupati . Inter or Degree/ For Field Two Wheeler must / whatsapp your resume to7396073590.

■ Urgent Requirement for Collection Executives and Telecallers in HDFC Bank Collections Department Location Tirupati. Cell: 7780602666, 9014790147

■ తిరుపతిలోని ప్రముఖ MNC కంపెనీకి మేనేజర్స్ కావలెను. Qual: డిగ్రీ-PG Sal: 30K - 40K Age: 25-40 Minimum 2 yrs Sales Experience. Cell: 8143212939

■ జయదేవ్ ఆటో ఫైనాన్స్ నందు పని చేయుటకు ఆటో డ్రైవింగ్ తెలిసిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. అర్హత 10th/ఇంటర్, జీ: 15000. తిరుపతి. Cell: 7032031292

■ తిరుపతి, రేణిగుంట ప్రాంతల్లో గల అపార్ట్‌మెంట్స్, హోటల్స్, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్, స్కూల్స్, కాలేజీలలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. PLN సెక్యూరిటీ సర్వీస్ & మ్యాన్ పోర్స్ ఆర్.ఎం.పల్లి, తిరుపతి ✆ 7680007085

■ తిరుపతిలోని శ్రీనివాస ఆటో స్పేర్ పార్ట్స్ షాపు నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. 10th/ఇంటర్ జీతం 10,000/- సంప్ర ✆ 7032031292

■ Raja Mahal Hotel, Chittoor Looking for a Manager good Amount of Experience to handle 17 Deluxe Rooms and 200 seater Banquet Hall. Cont: 9789994427

■ ప్రముఖ Govt (R) Co కి మండలాల వారిగా పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. అ: 10th డిగ్రీ జీ: 22,000 - 30,000 ట్రైనింగ్ ఇవ్వబడును. ✆ 8008830067

■ తిరుపతిలో ప్రతి ఆదివారం 12 గం.ల నుండి 3 గం.ల వరకు ఫుడ్ డెలివరీ చేస్తూ నెలకు 5000 రూ. సంపాదించే పార్ట్ టైం స్టూడెంట్స్, ఉద్యోగస్తులకు అవకాశం. బైక్ తప్పనిసరి. ✆ 8374878071

■ ప్రకృతి ఇన్‌ఫ్రాలో పనిచేయుటకు, టెలికాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Cont: రామానుజ సర్కిల్, SBI U/s 2nd ఫ్లోర్, తిరుపతి ✆ 9741163131, 9676329827

■ తిరుపతిలోని ప్రముఖ లాడ్జిలో పనిచేయుటకు, మేనేజర్స్ కావలెను. ✆ 9866622978, 0877-2222730, 0877-2222728

■ Wanted Distributers Entire Rayalaseema areas (Town wise & Mandal wise) for Gayathri Milk & Dairy Products. Interested Parties please Contact Ph - 9440586980., Rmkreddy - 9640833340 gmd.gmdplatp@gmail.com

■ తిరుపతి రామచంద్రపురం మండలం పచ్చికపాలెం రోడ్ శ్రీరామపురం ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్,లేడీగార్డ్స్,SO,ASOలు, బాడీగార్డ్స్ కావలెను.మంచిజీతం.8885422255, 8985322255

■ Wanted FMCG Marketing Executives for Kurnool, Kadapa & Chittoor Districts Minimum 5 years experience in relevant field. Interested candidates send their CV's to gmd. gmdplatp@gmail.com. AMP Sharma ASM Ph - 9440586980. Rmkreddy-9640833340. Note - send CV's than contact you personally.

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర:: 9177736826.

■ కష్టజీవికాదు. VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP&డాక్టర్స్ కావలెను.జీ.12,000/- - 35,000/- ఫ్రీ రూమ్ + భోజనం. HYD. Ph: 7995984445

■ హరికృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం. జీతం:18K. Ph:9640468899/ 9640258899

■ కష్టజీవి కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP&డాక్టర్స్ కావలెను. జీతం: 13,000/- - 35000/- ఫ్రీ రూమ్ + భోజనం. HYD. Ph: 7995374999

■ శ్రీకాళహస్తి సమీపంలో 30 ఎకరాల మామిడి పొలం 22 సెంట్లు రూ. 14లక్షలు హామీ ఇవ్వబడిన నెలవారీ రాబడితో రూ. 10,000/- (3సంవత్సరాలు).సంప్రదించండి.8019277811.

■ సత్యవేడు, చంద్రగిరి & చిత్తూరు, తిరుపతి లలోని అన్ని మండలకేంద్రాలలో ECome Express లో పనిచేయుటకు Delivery boys కావలెను. సంప్ర:: ✆ 89190 15932

నాలుగులైన్ల ప్రకటనకు రూ. 375/-
అదనపు లైనుకు రూ.: 90/-
Contact
9705444178
9951602970

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించవలసిందిగా, ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జేసీబీ..రెండు ట్రాక్టర్ల సీజ్



స్వాధీనం చేసుకున్న జేసీబీ

సైదాపురం : మండలంలోని చీకవోలు అటవీ ప్రాంతంలో సాగుతున్న అక్రమంగా ఖనిజాల తవ్వకంపై నెల్లూరు ఫారెస్ట్ అధికారులు బుధవారం దాడి చేశారు. ఒక జేసీబీతోపాటు రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. రేంజర్ మాల్యాద్రి మాట్లాడుతూ అనుమతులు లేకుండా తవ్వకాలు సాగిస్తే ఎంతటి వారినైనా వదిలి పెట్టే ప్రసక్తే లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది అమీనయ్య, రవిశేఖర్, విజయ్‌కుమార్, గిరిజాకుమారి, అనూష, ఖాసీం, రఫీ పాల్గొన్నారు.

అప్పులు తీర్చలేక వ్యక్తి ఆత్మహత్య



అశోక్ మృతదేహం

తిరుపతి క్రైమ్ : నగరంలోని కొర్లగుంటలో మంగళవారం రాత్రి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు.. స్థానిక చంద్రశేఖర్‌రెడ్డి కాలనీకి చెందిన నంబి అశోక్(30) కొబ్బరికాయల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఈ క్రమంలో రూ.5లక్షల వరకు అప్పులు చేశాడు. వడ్డీలు కట్టలేక, అప్పులు తీర్చలేక తీవ్రమైన మనస్తాపానికి గురయ్యాడు. అర్ధరాత్రి ఇంట్లో బెడ్‌రూమ్‌లోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. కుటుంబీకులు వెంటనే ఆస్పత్రికి తరలించగా, చికిత్సపొందుతూ మరణించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పద్మనాభరెడ్డి పార్థివదేహం వద్ద అంజలి ఘటిస్తున్న వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు రామ్‌కుమార్‌రెడ్డి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు



శోకసంద్రంలో వాకాడు

వాకాడు శోకసంద్రమైంది. పెద్దాయన లేడని కన్నీళ్లు పెట్టుకుంది. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) మాజీ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ సీజీసీ సభ్యుడు డాక్టర్ నేదురుమల్లి పద్మనాభరెడ్డి(91) అనారోగ్యంతో బుధవారం కన్నుమూశారు. దీంతో ఈ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం తెలుసుకున్న ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ముఖ్యనేతలు వాకాడుకు చేరుకున్నారు. పద్మనాభరెడ్డి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. - వాకాడు



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డితో నేదురుమల్లి పద్మనాభరెడ్డి (ఫైల్)



పార్టీ బలోపేతం కోసం గ్రామాల్లో పర్యటిస్తున్న పద్మనాభరెడ్డి (ఫైల్)



పార్టీ విస్తృత ప్రచారంలో పద్మనాభరెడ్డిని అరెస్టు చేస్తున్న పోలీసులు (ఫైల్)